శ్రీకాకుళం జిల్లా సైకిల్ షాపు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: పట్టణం జీటీరోడ్డులో గల శ్రీ విజయదుర్గ సైకిల్ షాపు సెంటర్‌లో శ్రీకాకుళం జిల్లా సైకిల్ షాపు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 139వ మేడే ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. యూనియన్ గౌరవాధ్యక్షులు టీకె గోవిందరావు ఏఐటీయుసీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మేడే వర్ధిల్లాలి.. ప్రపంచ కార్మికులంతా ఐక్యం కావాలి... ఏఐటీయుసీ జిందాబాద్.. సైకిల్ షాపు వర్కర్లకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జావాపు మురళి, పెద్దరాజు, చిన్నరాజు, బలగ శ్రీరామ్మూర్తి, యూనియన్ సెక్రటరీ చిక్కాల గోవిందరావు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు నిమ్మాడ కృష్ణమూర్తి, పెద్దఎత్తున కార్మికులంతా పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి 'సిలంబమ్' పోటీల్లో 'పేట' విద్యార్థుల ప్రతిభ

ద్వితీయ స్థానం కైవసం చేసుకున్న 'శ్రీ కృష్ణ మార్షల్ ఆర్ట్స్' విధ్యార్థులు

విశాలాంధ్ర-నరసన్నపేట: రాష్ట్ర స్థాయి సిలంబమ్(కర్ర సాము) పోటీల్లో నరసన్నపేటకు చెందిన శ్రీ కృష్ణ మార్షల్ ఆర్ట్స్ విధ్యార్థులు ఓవరాల్ ఛాంపియన్ షిప్‌తో పాటు ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. ఏలూరు జిల్లా కలిదిండి గ్రామంలో ఈ నెల 29వ తేదీన నిర్వహించిన సిలంబమ్ పోటీల్లో 38మంది విధ్యార్థులు ప్రధమ స్థానం సంపాదించగా వీరికి నిర్వాహకులు గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రం అందచేశారు. 16మంది ద్వితీయ స్థానం కైవసం చేసుకోగా, వీరికి నిర్వాహకులు సిల్వర్ మెడల్‌తో పాటు ప్రశంసా పత్రం అందచేశారు. అలాగే 22మంది తృతీయ స్థానం చేజిక్కించుకొగా, వీరికి నిర్వాహకులు బ్రాంజ్ మెడల్‌తో పాటు ప్రశంసా పత్రం అందచేశారు. శ్రీకాకుళం జిల్లాలో నరసన్నపేట పట్టణానికి చెందిన సిలంబమ్ పోటీల్లో విజేతలకు కోచ్, అవల చిన్నారావుతో పాటు ప్రముఖ బంగారు వ్యాపారులు, తంగుడు శ్రీధర్ సోదరులు అభినందనలు తెలియచేసి, కేక్ కట్ చేసి, విజేతలైన విధ్యార్థులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో విధ్యార్థులు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

అమరావతి వెళ్ళే బస్సుకు జెండా ఊపిన ఎమ్మెల్యే, రమణమూర్తి

విశాలాంధ్ర-నరసన్నపేట: నియోజకవర్గం నుండి కూటమి నాయకులు, కార్యకర్తలు అమరావతికి ప్రయాణించే బస్సుకు గురువారం ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి పచ్చ జెండా ఊపి, ప్రారంభించారు. రాష్ట్ర రాజధాని అమరావతి పున:నిర్మాణానికి ఈ నెల 2వ తేదీన దేశ ప్రధాని, నరేంద్ర మోడీ వస్తున్న సంధర్భంగా నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో కార్యక్రమానికి కూటమి శ్రేణులు హాజరవుతున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఏపీ మోడల్ స్కూల్ ఫలితాల్లో సత్తా చాటిన జె బి టి పాఠశాల విద్యార్థులు

విశాలాంధ్ర-జలుమూరు: ఏప్రిల్ 21న జరిగిన ఏపీ మోడల్ స్కూల్ పరీక్ష ఫలితాలు నేడు విడుదల అయ్యాయి. ఇందులో సారవకోట మండలం అవలింగి జె బి టిపాఠశాల విద్యార్థులు తమ సత్తా చాటుకున్నారని పాఠశాల వ్యవస్థాపకులు జోగు మహంతి మోహన్ గాంధీ అన్నారు. గురువారం విడుదలైన ఫలితాల్లో చింత హెూమప్రియ నూటికి 86 మార్కులు సంపాదించిందని పొన్నానా సౌజన్య 84 మార్కులు, పోలాకి పవన్ సాయి 82 మార్కులు సాధించినట్లు వ్యవస్థాపకులు మోహన్ గాంధీ తెలిపారు. పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో ఉపాధ్యాయుల బోధన కార్యక్రమాన్ని అమలు చేస్తున్నందున అన్ని రంగాల్లో ముందడుగులో ఉంటున్నారని మోహన్ గాంధీ తెలిపారు.

అర్హులకు పెన్షన్లు పంపిణీ



విశాలాంధ్ర-టెక్కలి: గ్రామ పంచాయతీలో ఉన్న అర్హులకు తప్పనిసరిగా పెన్షన్లు కూటమి ప్రభుత్వంలో మంజూరు చేస్తుందని కోట శివరామరాజు అన్నారు. మండలంలోని పెద్దసాన గ్రామంలో కొత్తగా మంజూరైన వితంతు పెన్షన్లు ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి త్వరలోనే పెన్షన్ పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను త్వరలోనే ప్రజలకు అందుతాయని తెలిపారు. పంచాయతీలో ఎలాంటి సమస్యలు ఉన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకువెళ్లిన ఒక్క రోజులో సమస్యను పరిష్కారమయ్యే విధంగా చూస్తానని మంత్రి హామీ ఇచ్చారని పంచాయతీలో ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, గ్రామస్తులు పెన్షన్ దారులు పాల్గొన్నారు.

ఐక్యతకు నిదర్శనమే మేడే.. ఎమ్మెల్యే గొండు శంకర్



విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ఐక్యతకు నిదర్శనమే మేడే అని, మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినమని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని పొట్టి శ్రీరాములు మార్కెట్‌లో టీఎన్‌టియుసీ ఆధ్వర్యంలో గురువారం మేడే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ చికాగోలో ఉన్న కొంత మంది ప్రాణత్యాగం చేసి ప్రపంచంలోని కార్మిక వర్గాలకు కొత్త వెలుగును ప్రసాదించిన రోజు అని పేర్కొన్నారు. ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయం లో మేమూ మనుషులమే, మా శక్తికి కూడా పరిమితు లుంటాయి, ఈ చాకిరీ మేం చేయలేమని పనిముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పో రాడి చివరకు ప్రాణాలను సైతం తృణ ప్రాయంగా త్యజించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనమని పేర్కొన్నారు. 24 గంటలలో ఎనిమిది గంటలు పని, ఎనిమిది గం టలు విశ్రాంతి, ఎనిమిది గంటలు రిక్రియేషన్ అన్న పద్ధతిని కార్మికులు పోరాటం ద్వారా సాధించుకున్నారని తెలిపారు. చికాగో పోరాటం కంటే ముందే భారత దేశంలో కలక త్తాలో కార్మికులు నిర్ణీత పని గంటల కోసం హౌరా రైల్వేస్టేషన్‌లో 1862లో సమ్మె చేశారవి వివరించారు. ఇప్పటికీ దేశంలో అక్కడక్కడ ఈ శ్రమ దోపిడీ కళ్లకు గట్టినట్లు కనిపిస్తుంటుందని, వివిధ రంగాల్లో విద్యావంతులైన యువత నేడు అధిక శ్రమదోపిడీకి గు రవుతూనే ఉన్నారని పేర్కొన్నారు. కార్మిక హక్కులకోసం పోరాడి విజయం సాధించిన రోజు మే 1న కార్మికులు పండగ రోజు అని పేర్కొన్నారు. కార్మికులు హక్కులను కాపాడే కార్యక్రమం కూటమి ప్రభుత్వం మన నవ్యంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపడుతున్నారన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కూటమి ప్రభుత్వం లక్ష్యం అని ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణాధ్యక్షులు మాదారపు వెంకటేష్, మాజీ పట్టణాధ్యక్షులు పొట్నూరు వెంకటరమణ, మార్కెట్ కమిటీ అధ్యక్షులు కోరాడ హరగోపాల్, కార్మిక నాయకులు, కార్మిక సోదరులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సివిల్‌సప్లై హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: జిల్లా సివిల్‌సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక డీసీఎంఎస్ మిల్లు ఆవరణంలో యూనియన్ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘణంగా నిర్వహించారు. మొదటి యూనియన్ అధ్యక్షులు కెంబూరి శ్రీమన్నారాయణ ఏఐటీయుసీ జెండా ఆవిష్కరణ చేశారు. కార్మికులు 139వ మేడే ఉత్సవం వర్ధిల్లాలి... ప్రపంచ కార్మికులు ఐక్యం కావాలి.. ఏఐటీయుసీ జిందాబాద్... సివిల్ సప్లై హమాలీలకు ప్రభుత్వం చేసిన అగ్రిమెంట్ అంశాలన్నీ అమలు చేయాలి, రిటైర్ అయిన హమాలీలకు ప్రావిడెండ్ ఫండ్ తెప్పించాలి, ప్రతీ కార్మికునికి మూడు జతలు యూనిఫారం వస్త్రాలు వెంటనే మంజూరు చేయాలి, 14 నెలల ఏరియర్స్ వెంటనే ఇప్పించాలి, గతంలో మెర్జింగ్ చేసిన మండల గొడౌన్‌లను యధాతంగా కొనసాగించాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని నినాదాలు చేశారు. యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా కార్యదర్శి చిక్కాల గోవిందరావు మాట్లాడుతూ కార్పొరేషన్ చేసిన అగ్రిమెంట్ వెంటనే అమలు చేయాలి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, హమాలీలందరికీ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా జిల్లా ఏఐటీయుసీ అధ్యక్షులు డోల శంకరరావు, కార్యదర్శి కొమర భాస్కరరావు, సీపీఐ జిల్లా మాజీ కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి, జిల్లా సీపీఐ సమితి సభ్యులు ఎన్. కృష్ణమూర్తి తదితర కార్మికులు పాల్గొన్నారు.

కార్మికులు ఆరోగ్యంగా ఉండాలి

మే డే వేడుకల్లో ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర-నరసన్నపేట: కార్మికులు ఆరోగ్యంగా ఉండాలని ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. గురువారం స్థానిక జట్టు కళాసీ యూనియన్ ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే, రమణమూర్తి జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికుల కుటుంబాలకు చెందిన పిల్లలు కార్మికులుగా ఉండకూడదని, వారికి నాణ్యమైన విద్యను అందించి, వారు ఉన్నత స్థాయిలో ఉద్యోగాలు చేసేలా కార్మికులు కృషి చేయాలన్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే, రమణమూర్తి పాల్గొని, ప్రజలకు భోజనాలకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో జట్టు కళాసీ యూనియన్ గౌరవ అధ్యక్షులు, మేజర్ పంచాయితీ మాజీ సర్పంచ్, పుచ్చల విశ్వేశ్వరరావు, వైస్ సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు, కళింగ కార్పోరేషన్ రాష్ట్ర ఛైర్మన్, రోణంకి కృష్ణంనాయుడు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్, బలగ ప్రవీణ్‌కుమార్, టిడిపి నాయకులు, భైరి భాస్కరరావు, కింజరాపు రామారావు, గొద్దు చిట్టిబాబు, బోయిన సతీష్, జామి వెంకటరావు, పీస కృష్ణ, బతకల సంతోషి, పుచ్చల కల్పన, బలగ భారతి, జట్టు కళాసీ యూనియన్ అధ్యక్షులు, నేతింటి జనార్ధనరావు, మాజీ అధ్యక్షులు, కింజరాపు ముసలినాయుడు, కళాసీలు, తోట వాసుదేవ్, నేతింటి గోపి. పట్ట అప్పన్న ఉన్నారు.

ఘనంగా కార్మికుల దినోత్సవం

విశాలాంధ్ర-శ్రీకాకుళం: జిల్లా ఏఐటియుసి అధ్యక్షులు డోల శంకర్రావు అధ్యక్షతన పట్టణంలో గురువారం డే అండ్ నైట్ జంక్షన్ కూడలి లో అంబేద్కర్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఏఐటియుసి అధ్యక్షులు డోల శంకరరావు మాట్లాడుతూ 1886లో చికాగో నగరంలో కార్మిక వర్గం చేసిన పోరాటం, ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్న చారిత్రక నేపథ్యాన్ని వివరించారు. అంబేద్కర్ ఆటో యూనియన్ స్థాపించిఆరు సంవత్సరాలు అయిందని, ఈ యూనియన్ కు అన్ని వేళల వెనువెంట ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడానికి ఎప్పుడు సిద్ధంగా ఉంటామని అన్నారు. జిల్లా ఏఐటియుసి కార్యదర్శి కొమర భాస్కరరావు మాట్లాడుతూ బ్రిటిష్ వారు పరిపాలనలో కార్మికులు వారి లాఠీలకు, తూటాలకు ఎదురు తిరిగి తమ హక్కుల కోసం పోరాడి వారి హక్కులు సాధించుకుని 1923 నుంచి మేడే దినోత్సవం జరుపుకుంటున్నారని అన్నారు. సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ ఎంతోమంది రక్తం చిందించి కార్మికుల హక్కులను సాధించుకున్నారని ఆయన అన్నారు. అలాగే అంబేద్కర్ ఆటో యూనియన్ అధ్యక్షుడు కార్యదర్శులు అక్కి అంజి, వై. మురళి ఆధ్వర్యంలో మేడే దినోత్సవాన్ని జరుపుకుంటూ, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటోలకు సరైన నిలుపుదల స్థలము లేవని, రోడ్లమీద ఆపితే జరిమానా పోలీసులు విధిస్తున్నారని, కొంతమేర టాక్స్ రూపేనా కట్టడం జరుగుతుందని, ఇలా అయితే ఆటోడ్రైవర్లు తన కుటుంబాలతో బ్రతకడం కష్టమని వారి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నిమ్మాడ కృష్ణమూర్తి, మురళి, సేనాపతి కిరణ్, ఎస్ శ్రీను, ఎల్ల పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల ఐక్యతతోనే మనుగడ సాధ్యం

- జిల్లా కార్మిక సంఘాల అధ్యక్షుడు చాపర రమేష్

విశాలాంధ్ర-ఆమదాలవలస: చట్ట పరంగా కార్మికులకు అందవలసిన సంక్షేమ పథకాలు అమలు జరగాలంటే, కార్మికులంతా ఐక్యం గా ఉంటేనే మనగడ సాధిస్తామని జిల్లా కార్మిక సంఘాల అధ్యక్షుడు చాపర్ రమేష్ పిలుపునిచ్చారు. గురువారం మే డే సందర్భంగా పట్నంలో గల పాతినవాని వీధిలో గల కామ్రేడ్ చాపర అప్పారావు భవనం వద్ద కార్మిక జెండాను ఎగరవేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరిగే కార్మిక దినోత్సవం రోజున కార్మికులంతా మరింత ఐక్యంగా పోరాటాలు ఉద్యమాలు సాగించాలని ఆయన కోరారు. జిల్లా లో అనేకమంది కార్మికులు దుర్భర పరిస్థితులను అనుభవిస్తున్నారని వీరిని ప్రభుత్వం ఆదుకోవా లని ఆయన కోరారు. జిల్లాలో గల అనేక కర్మా గారాల్లో పూర్తిగా కాంట్రాక్టర్ ఔట్సోర్సింగ్ కార్మి కులతో భారీ యంత్రాల వద్ద పనిచేస్తున్నారు తప్ప ఆయా యాజమాన్యాలు రెగ్యులర్ కార్మికులను నియామకాలు చేపట్టడం లేదని ఆయన పేర్కొ న్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక రంగంపై దుర్మార్గపు చర్యలు చేపడుతుంది తప్ప వీరి సంక్షేమ పథకాలు చట్టాలను పూర్తిస్థాయిలో అమ లు చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశా రు. దేశ సరళీకృత ఆర్థిక విధానాలు కార్మిక వర్గా న్ని మరింత దెబ్బతీస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకీ కార్మిక వర్గాలపై ధనిక వ్యాపార వర్గాల దోపిడీ పెరుగుతుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మిక చట్టాలను సంక్షేమ పథకాలను ప్రభుత్వం విధిగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు టీ. ధనుంజయరావు, మరియు జూట్ కార్మికులు మంగం అప్పారావు వెలమల విష్ణు వాడాడ రమణమూర్తి గ్యాస్ కార్మికులు సత్యనా రాయణ పంతులు పొట్నూరు రమణ కోటి శ్రీని వాస్ పాల్గొనగా సీనియర్ వర్క్ షాప్ కార్మికుడు మేటికోటి ప్రసాదరావు కార్మిక జెండాను ఎగర వేశారు. అనంతరం కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ పలు నినాదాలు చేపట్టారు.

కార్మిక వర్గం పై దాడులు సరికాదు

విశాలాంధ్ర-టెక్కలి: కార్మిక వర్గం పై దాడులు సరికాదని సిఐటియు నంబూరు షణ్ముఖరావు అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మండలంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపం నుండి శంబానవీధిలో గల నూతన నిర్మాణ సిఐటియు కార్యాలయంనకు కార్మికులంతా ప్రదర్శనలగా వెళ్లారు. అనంతరం సిఐటియు నాయకులు కార్మికులు చే జెండాను ఆవిష్కరించారు. అనంతరం షణ్ముఖరావు మాట్లాడుతూ కార్మిక వర్గం పై దాడులు పెరుగుతున్నాయని, పోరాడి సాధించుకున్న చట్టాలను ఉల్లంఘించి చివరకు కోడుల పేరుతో హక్కులు లేకుండా చేస్తున్న పాలకులు విధానాలు కు వ్యతిరేకంగా మే 20 న దేశవ్యాప్త సమ్మె లో పాల్గొంటున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ కార్మిక యువజన ప్రజాసంఘాల నాయకులు టి.ధర్మారావు,కె.కామేశ్వరరావు,వి.ధనంజయరావు, యు.లక్ష్మణరావు, బగాది వాసుదేవరావు, బాలయ్య, వైకుంఠ రావు,ఆవుల వేణుగోపాల్, బమ్మిడి అప్పన్న, తిర్లంగి అప్పన్న, దవల లక్ష్మీనారాయణ, బెండి హరి, ప్రబా మేస్త్రీలు, నారాయణరావు, కూన కనకరాజు తదితరులు భవణ నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించిన సీనియర్ నాయకులు

విశాలాంధ్ర-టెక్కలి: టెక్కలి మండల కేంద్రంలో యుటిఎఫ్ అధ్యక్షులు పడాల గణపతి రావు అధ్యక్షతన మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు పాలవలస ధర్మారావు ముప్పిలి కామేశ్వరరావు చేతుల మీదుగా యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా సహాధ్యక్షులు కురమాన దాలయ్య మాట్లాడుతూ ఎందరో శ్రామికుల ఫలితము చికాగోలో హే పట్టణంలో లక్షలాదిమంది కార్మికులు పారిశ్రామిక దోపిడీదారులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఎందరో కార్మికులు తన ప్రాణాలను అర్పించి ఇప్పుడు ఉన్నటువంటి ఎనిమిది గంటల పని విధానాన్ని తెప్పించుకోవడం జరిగిందని గుర్తు చేశారు. అప్పుడున్న పరిస్థితులకు వ్యతిరేకంగా కార్మికవర్గ చైతన్యం కోసం కార్మికవర్గ ప్రయోజనాల కోసం వెట్టిచాకిరీ విధానాన్ని నిర్మూలించడం కోసం శ్రామికులంతా ఏకమై తమ హక్కులు సాధించుకోవడం జరిగిందని తెలిపారు. ఇప్పటి ప్రభుత్వాలు కార్మిక చట్టాలను రద్దు చేస్తూ లేబర్ కోడ్ను అమల్లోకి తెచ్చి శ్రామికుల యొక్క శ్రమ దోపిడీ మరల పునాదులు వేయాలని చూస్తున్నారు. దీనిని శ్రామికులు మేధావులు ఉపాధ్యాయులు అందరూ ఏకమై ఆ విధానాన్ని లేబర్ కోడ్లక వ్యతిరేకంగా పోరాటం చేసి మన పూర్వీకులు సాధించినటువంటి ప్రయోజనాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. అనంతరం మండల ప్రధాన కార్యదర్శి తమ్మినాన వైకుంఠరావు మాట్లాడుతూ మేడే వర్ధిల్లాలి శ్రామికులంతా ఏకమవ్వాలని మేధావులుగా మనందరం శ్రామికు వర్గం పోరాటంలో పాల్గొవాలని తెలిపారు. ఇప్పటికీ సమాజంలో జరుగుతున్న అసమాన తలను రూపుమాపణంలో ఉపాధ్యాయ మేధావి వర్గము పాల్గొని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గిలియాపుట్టి ప్రధానోపాధ్యాయులు గణపతి రావు, మండల గౌరవాధ్యక్షులు కుమారస్వామి రాజు, ట్రెజరర్ ఆర్ విజయ్ కుమార్, ఎన్ కృష్ణారావు, అరుణ కుమారు, వైకుంఠరావు, శ్రీను, రమేష్ కుమార్, పిఈటి అసోసియేషన్ తరఫున రఘు, నారాయణరావు, లక్ష్మణరాజ, లక్ష్మీనారాయణ, పాపారావు, ఈశ్వరరావు, నగేష్ కుమార్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మోదీ పర్యటన విజయవంతం చేయండి...

ఎమ్మెల్యే ఎంజీఆర్

విశాలాంధ్ర-హిరమండలం/పాతపట్నం: అమరావతి పున: నిర్మాణ పనులు ప్రారంభోత్సవానికి విచ్చేయు చున్న మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటనకు విజయవంతం చేయుటకు పాతపట్నం నియోజవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో నియోజకవర్గం లోని 5 మండలాలకు చెందిన కూటమి నాయకులు కార్యకర్తలు, అభిమానులు 10 బస్సులతో భారీగా అమరావతికి గురువారం బయలుదేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బయలుదేరిన ప్రతి బస్సు ను జెండా ఊపి ప్రారంభించారు. చలో అమరావతి అమరావతి అభివృద్ధి ని లక్ష్యం గా సీఎం నారా చంద్రబాబు నాయుడు కంకణం కట్టుకున్నారని మళ్ళీ కూటమి ప్రభుత్వం ను రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని ఎమ్మెల్యే ఎం జి ఆర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

మోదీ పర్యటన విజయవంతం చేయండి

స్టేట్ రజక కార్పొరేషన్ డైరెక్టర్ రాము

విశాలాంధ్ర-రణస్థలం: ఆంధ్రప్రదేశ్ రాజధానిని అమరావతి పున: నిర్మాణ పనులు ప్రారంభోత్స వానికి విచ్చేయుచున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటనకు విజయవంతం చేయాలని స్టేట్ రజక కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి రజిక సాధికారిక కమిటీ నాయకులు రజక సంఘం నాయకులు రజక టిడిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని డైరెక్టర్ రాము పిలుపునిచ్చారు.

కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యానికి ఏడుగురు బలి...

- ముందస్తు చర్యలు శూన్యం...

వైసీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

విశాలాంధ్ర-హిరమండలం/పాతపట్నం: సింహాచలం శ్రీ వరహ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయం లో చందనోత్సవం సందర్భంగా భక్తులు సౌకర్యార్థం ముందస్తు చర్యలు తీసుకోవటంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి దారుణమని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి గురువారం ఆవేదన వ్యక్తం చేశారు. గోడ కూలి ఏడుగురు భక్తులు మృతి చెందడం చాలా బాధాకరంగా ఉందన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ముందస్తు చర్యలు తీసుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించటం వలన ఈ ఘోర ఘటన చోటు చేసుకుందన్నారు. గోడ నిర్మాణంలో ఏ మాత్రం నాణ్యతా ప్రమాణాలను లేకుండా నిర్మించడం పట్ల వ్యవహరించే తీరు 7 గురు భక్తుల ప్రాణాలు అన్యాయంగా కోల్పోయారన్నారు. చంద్రబాబు నాయుడు పాలనలో ఆనాటి నుంచి ఈ నాటివరకు నిస్కల్మషంగా భక్తుల ప్రాణాలు కోల్పోతున్నారని, వారి పట్ల ఎప్పుడూ ఇదే ధోరణి సాగుతుందన్నారు. మన అందరి కలియుగ దైవం, అవతార పురుషుడు శ్రీ శ్రీ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి తిరుమల తిరుపతి దేవస్తానం, సన్నిధానం నందు ఉన్న గోశాల లో వందలాది గోవులు మరణించాయి. ఈ వార్త విన్నప్పుడు నాకు చాలా బాధగా ఉంది. శ్రీ వెంకటేశ్వర స్వామి మన ఆంధ్రప్రదేశ్ లో వెలసిన కలియుగ ప్రత్యక్ష ఆరాధ్య దైవం. యావత్ భారత్ దేశం మాత్రమే కాదు ప్రపంచంలోని 200 కి పైగా దేశాలలో, శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కలియుగ ప్రత్యక్ష దైవంగా ఆరాధిస్తున్నారు. చంద్రబాబు కుటిల రాజకీయాల కోసం తిరుమల శ్రీవారి ప్రసాదంపై దుష్ప్రచారం చేశారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా కనీస ఏర్పాట్లు చేయడంలో విఫలం కావడం వల్లే తిరుపతిలో భక్తుల మధ్య తొక్కిసలాట జరిగి ఆరుగురు చనిపోయారు. తిరుపతిలో వైకుంఠ ఏకాదశి టోకెన్ల కోసం వచ్చిన వారంద రినీ ఒక్కసారిగా వదలడం వల్ల తొక్కిసలాట జరిగింది. శ్రీకాకుళం నందు శ్రీకూర్మంలో తాబేళ్లు మృత్యువాత పడ్డాయి. చంద్రబాబు గత పాలనలో గోదావరి పుష్కరాల సందర్భంగా ఆయన ప్రచార ఆర్భాటం కోసం భక్తులను గుంపుగా వదలడం వల్ల తొక్కిసలాట జరిగి 29 మంది మృత్యువాత పడ్డారు. ఈ ప్రభుత్వం నిర్లక్ష్యానికి ఇంకా ఎంత మంది భక్తులు బలి కావాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చంద్రబాబు పాలనలో ఇలాంటి అవాంఛనీయ ఘటనలు ఇంకా ఎన్ని జరుగుతాయె న ని ప్రజలు ఆందోళనకు గురిచెందుతున్నారు.

సీతాసాగరాన్ని మినీ రిజర్వాయర్ తీర్చిదిద్దుతాం..

విశాలాంధ్ర-నందిగాం: నందిగాంలో ఉన్న సీతసాగరాన్ని మినీ రిజర్వాయరుగా తీర్చిదిద్దుతామని వంశధార శాఖ ఎస్ఈ పీవీ తిరుపతిరావు అన్నారు. ఆ శాఖ ఈఈ శేఖరరావుతో కలిసి గురువారం సీతసాగ రాన్ని పరిశీలించారు. మంత్రి నిమ్మల రామానాయుడు, వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుల సూచనల మేరకు సాగు, తాగు నీరు అందించడంతో పాటు టూరిజం హబ్గా రూపాంతరం చెందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నందిగాం నీటి సంఘ అధ్యక్షుడు కొన్ని జయరాం, ఏఈలు భాస్కర్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో ఏది ప్రోటోకాల్...

విశాలాంధ్ర-ఆమదాలవలస: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా బాలికల చదువులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ చదువు కు నేందుకు ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించే విధంగా ఆ పాఠశాలలు అభివృద్ధి చెందేందుకు కావలసిన నిధులను కూటమి ప్రభుత్వం చంద్ర బాబు నాయుడు నేతృత్వంలో ఎమ్మెల్యే కృషి ఫలితంగా విడుదలయ్యాయి. ఆ పనులను ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేశా రు. అయితే ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రోటోకా ల్ పాటించలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కేజీబీవీ పాఠశాల కే మునగవలస పంచాయతీ తాళ్లవలస పరిధిలో ఏర్పాటు చేశారు. ఇటీవల కూటమి ప్రభుత్వం విడుదల చేసిన 255 లక్షల రూపాయలు అభివృద్ధి పనులకు ఏప్రిల్ 25వ తేదీన శంకుస్థాపన చేశారు. ప్రభుత్వంలోని పాలక సభ్యులతోపాటు మండలంలోని ఎంపీపీ, జడ్పి టిసి లను కూడా శిలాఫలకంలో చేర్చారు. స్థానిక కే మునగ వలస సర్పంచ్, ఎంపీటీసీ పేర్లను అధి కారులు విస్మరించారని ఆరోపణలు వినిపిస్తున్నా యి. సర్వ శిక్ష అభియాన్ పరిధిలో నిర్మాణాలకు సన్నాహాలు జరిగాయి. ఈ విషయంలో ప్రోటోకాల్ నిబంధనలు వారికి తెలియబ అంటూ కొంతమం ది వైసీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. నిజానికి సర్పంచ్ వైసీపీ మద్దతుదారు, కానీ ఎంపీటీసీ మాత్రం సైకిల్ గుర్తుపై గెలిచినవారు. వారి పేర్లు లేకపోవటం గమనార్హం. ఇదిలా ఉండగా తాళ్ల వలస ప్రాంతం మున్సిపాలిటీ రెవెన్యూ పరిధిలోకి వస్తుందని అందుకే వారి పేర్లు లేవనే వాదన అధి కారులు వినిపిస్తున్నారు. అలాంటి పరిస్థితు ల్లో ఎంపీపీ జడ్పిటిసి పేర్లు ఎందుకు శిలాఫలకంలో చేరాయో అధికారులకే తెలియాల్సి ఉంది. అటు వంటి పరిస్థితుల్లో పురపాలక సంఘ కమిషనర్, మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి వారి పేరు లేక పోవడం గమనార్హం. అధికారుల వాదన మేరకు మున్సిపాలిటీ అయితే కమిషనర్ పేరు ఉండాలి, మండల పరిధి అయితే సర్పంచ్, ఎంపీటీసీ పేర్లు ఉండాలి. ఈ వివాదం కలెక్టర్ దృష్టికి చేరకముందే అధికారులు పరిష్కరించాల్సిన అవసరం ఉంది. ఈ విషయమై సర్వ శిక్ష అభియాన్ ఏపీసీ ఎస్ శశిభూషణ రావు ను వివరణ కోరగా కేజీబీవీ పాఠశాల సర్వ శిక్ష అభియాన్ పరిధిలో ఉందని ప్రోటోకాల్ అంశం ఇంజనీరింగ్ అధికారులు కానీ వివరించారు. సర్వ శిక్ష అభియాన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి వెంకట నారాయణ మూర్తి వద్ద ప్రస్తా వించగా రాజకీయ నాయకులు అయితే ప్రోటో కాల్ పరిగణలో ఉంటుందని అధికారులవి లేక పోయినా ఫర్వాలేదని బదులిచ్చారు. మున్సిపా లిటీ బౌండరీ కనుక కమిషనర్, ప్రత్యేక అధికారి పేర్లు లేకపోయినా పరవాలేదని మునుముందు ఇటువంటివి జరగకుండా చర్యలు చేపడతామని డివిఎస్ మూర్తి తెలిపారు.

నాటు సారా పై విస్తృత దాడులు

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని బంజుపుట్టుగ గ్రామంలోఎక్సైజ్ మొబైల్ సి. ఐ జి. వి.రమణ ఆద్వర్యంలో నాటు సారా పై విస్తృత దాడులు చేపట్టారు.ఈ మేరకు గురువారం ఇచ్ఛాపురం ఎక్సైజ్ మొబైల్ పెట్రోలింగ్ సి.ఐ మరియు సిబ్బంది కలిసి బంజుపుట్టుగ గ్రామానికి చెందిన బంజు శ్యామారావు అనే వ్యక్తి నుంచి 100 నాటు సారా ప్యాకెట్లను స్వాధీన పరచుకొని కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి ఇచ్ఛాపురం ఎక్సైజ్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. ఎవరైనా నాటు సారా అమ్మినా సరఫరా చేసినా కేసులు నమోదు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇచ్ఛాపురం మొబైల్ పెట్రోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

కనువిందు చేసిన రెండు రంగుల మందారం



విశాలాంధ్ర-కవిటి: పూజా కార్యక్రమాల్లో విరివిగా ఉపయోగించే మందార పుష్పాలు ఎరుపు, పసుపు, తెలుపు తదితర రంగుల్లో ఉంటాయి. అయితే ప్రగాడపుట్టుగ గ్రామంలో పూడి సత్యనారాయణ ఇంట్లో గురువారం వికసించిన ఓ పసుపు మందారం రెండు వర్ణాలతో ఆకట్టుకుంది. మందారానికి ఓవైపు పసుపు, మరో వైపు ఎరుపు రంగులతో చూసేందుకు ముగ్ధ మనోహరంగా కనిపిస్తోంది. దీనిపై స్థానిక ఉద్యాన శాఖ అధికారిని సంప్రదించగా జన్యుపర లోపాలతో కొన్ని పూలలో జాతులు మిశ్రమ వర్ణాలు కనిపిస్తాయని తెలిపారు.

పహల్ గాం మృతులకు నివాళులు

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని ఎర్రగోవింద పుట్టుగ గ్రామంలో శ్రీకన్యకాపరమేశ్వరి యూత్ అద్వర్యంలో కశ్మీర్లో పహల్గాం ఉగ్రవాదుల దాడిలో అశువులు బాసిన వారికి కొవ్వొత్తులతో ర్యాలీ చేపట్టి నివాళు లర్పించారు. మృతుల కుటుంబాలకు ప్రగాడ సానుభూతి తెలియజేస్తూ భారత్ మాతాకీ జై, ఉగ్రవాదం నశించాలని నినాదం చేశారు.ఈ కార్యక్రమంలో ఈపరి రమణ మూర్తి ,చెన్నురు రమేష్ ,ధర్మారావు,ఎం. ప్రసాద్, పి. రఘునాథ్, సిహెచ్ సురేష్, బి. హేమాచలం, వెంకట్రావ్, పీ.రాజు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యత
ఎమ్మెల్సీ నర్తు రామారావు

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని అన్ని గ్రామాల్లో మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు స్థానిక సంస్థల శాసన మండల సభ్యులు నర్తు రామారావు తెలిపారు. ఈ సందర్భంగా రాజపురం గ్రామం లో మండల పరిషత్ 15 ఆర్థిక సంఘం నిధులు నుండి రూ. 4ల లక్షలతో

సామాజిక మండపం నిర్మాణంకు శంకుస్థాపన కార్యక్రమం ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీ కడియాల పద్మా ప్రకాష్ చేతుల మీదుగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు సనపల కృష్ణారావు, వైసిపి నాయకులు ఎన్ని అశోక్,సత్యనారాయణ పాడి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రైతులు యాంత్రిక పనిముట్లు వాడకం ఉపయోగకరం

విశాలాంధ్ర - ఆమదాలవలస : రైతులు యాంత్రికరణ పరికరాలు ఉపయోగించి అధిక దిగుబడులు సాధించవచ్చు అని వీటి ద్వా రా ఎంతో ఉపయోగకరం ఉందని ప్రిన్సివల్ సైంటి స్ట్, శాస్త్రవేత్తలు తెలిపారు. గిరి మాలతీ రైతు ఉత్పత్తి కంపెనీల ద్వారా వ్యవసాయ యాంత్రీక రణ పనిముట్లు చూసిన ప్రతి స్ప్రేర్స్ 20 నీటి పంపులు టార్పాలిన్ పంపిణీ చేసారు. ఈ కార్య క్రమంలో ఆర్ఫ్ సంస్థ, నాబార్డ్ సహకారంతో ఏర్పాటు చేసిన సమావేశం లో దుద్దు కళ్ళు గ్రామం, గుమ్మలకిపురంమండలం, పార్వతీపురం మన్యంజిల్లాలో జరిగింది. ఈ కార్యక్రమంలో అశో క్ కుమార్ ప్రిన్సిపాల్ సైంటిస్ట్ టి రాజశేఖర్ శాస్త్ర వేత్త ఉద్యానవన పరిశోధన కేంద్రం పెద్దపేట వారు మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో వ్యవసా య యాంత్రికరణ పనిముట్లు రైతులు ఉపయో గించుకోవడం ఎంతో సంతోషకరమని, జీడిపంట లో మెలకువలు యాజమాన్య పద్ధతులు పాటిస్తే

అది లాభాలు వస్తాయని రైతులకు ఉద్యానవన సంబంధించిన శిక్షణ కల్పించారు. నూక సన్యాసి రావు మాట్లాడుతూ రైతు ఉత్పత్తి కంపెనీలో రైతులు భాగస్వామ్యం కావాలి అని అన్నారు. ఎఫ్ పి ఓ ద్వారా వచ్చే 40 % సబ్సిడీ లు రైతులు పొందాలి అని తెలియజేశారు. రైతులు పాత విత్తనాలను సీడ్ బ్యాంకు ఏర్పాటు చేసుకుంటే సహజ వ్యవసాయం చేసినా దిగుబడి వస్తుంది. హైబ్రిడ్ విత్తనాలు వాడితే ఎరువులు వేస్తేనే దిగు బడి వస్తాయి అని వివరించారు. పెట్టుబడి ఖర్చు పెరుగుతుంది. అందువలన పాత విత్తనాలను జాగ్రత్తగా సీడ్ బ్యాంకు ఏర్పాటు చేసుకోండి అని చెప్పారు. పని చేస్తున్న ప్రాంతాల్లో వివిధ రకాల పాత విత్తనాలను పరిరక్షిస్తున్నాం అని తెలిపారు. నాటు కోళ్ళ పెంపకం దీనివల్ల అదనపు ఆదాయం వస్తుందని అన్నారు. కూరగాయలు తోటలు వేసు కోవడం వల్ల ఇంటికి సరిపడా ఉంచుకొని మిగతా వి అమ్ముకోవడం ద్వారా అదనపు ఆదాయం సంపాదించవచ్చు అన్నారు. చెరువుల్లో చేపలు పెంచడం, చేపల చెరువు గట్టు వద్ద కూరగాయల పంటలు వేసుకోవడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. రైతులకు ఏవైనా మొక్క లు కావాలంటే మీకు నర్సరీ ఏర్పాటు చేస్తాం అన్నారు. ఏ మొక్కలు కావాలి అని అడగగా రైతులు బొప్పాయి, మామిడి, సపోటా, జామి, మునగ మొక్కలు కావాలి అని చెప్పారు. రైతు లకు వరి లైన్ పద్ధతి, గులి రాగి పద్ధతి పైన శిక్షణ ఇప్పిస్తాం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో గిరి మాలతి రైతు ఉత్పత్తి కంపెనీ సీఈవో తిరుపతి రావు ఎన్ అనూప్ కోఆర్డినేటరఆర్ఫ్ సూర్యం సచివాల సిబ్బంది హాజరయ్యారు.

పెన్షన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎన్ఈఆర్

విశాలాంధ్ర - రణస్థలం : మండలం జెఆర్ పురం పంచాయతీ సీతావలస గ్రామంలో గురువారం వృద్ధులకు, వికలాంగులకు ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వరరావు పెన్షన్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సామాజిక పింఛన్ పంపిణీ అర్హులైన అందరికీ అందేలా చంద్రబాబు నాయుడు పరిపాలన సాగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం ఆనందరావు, పిసిని జగన్నాథం నాయుడు, డీజీఎం శ్రీను, దన్నాన చిరంజీవి, దన్నాన మహేష్, దమ్ము శ్రీను, దన్నాన లక్ష్మణరావు, జనసేన రమణ, కరాటే లక్ష్మణ్, జక్కంపూడి రామ్మోహనరావు మరియు పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ పాల్గొన్నారు.

900 లీటర్ల బెల్లపు ఊటలు ధ్వంసం

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో నవోదయం 2లో భాగంగా మందస మండలం రామరాయి గ్రామంలో 400 లీటర్లు, గోపటూరు గ్రామంలో 900 లీటర్లు బెల్లపు ఊటలను ధ్వంసం చేసినట్లు సీఐ కె.బేబీ తెలిపారు. ఈ దాడుల్లో వీఆర్వో తులసీదాస్, సర్వేయర్ వినోద్, తులసి, ఇన్స్పెక్టర్ కె.బేబీ, మొబైల్పార్టీ సీఐ జి.వి.రమణ, సబ్ఇన్స్పెక్టర్ సుజాత, కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు. అలాగే 8 మంది నాటుసారా ముద్దాయిలను సోంపేట, కంచిలి మండల మెజిస్ట్రేట్స్ వద్ద బైండోవర్ చేసినట్లు తెలిపారు. కంచిలి మండలంలో నాలుగు లీటర్ల నాటుసారాతో రత్నాల బాలాజీని అరెస్ట్ చేశారు.

సారవకోట గ్రంథాలయంలో విద్యార్థులకు డ్రాయింగ్ పరీక్షలు

విశాలాంధ్ర - జలుమూరు : మండల కేంద్రంలో సారవకోట బాపూజీ స్మారక గ్రంథాలయ ఆవరణలో గురువారం వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా పలువురు విద్యార్థిని విద్యా ర్థులకు డ్రాయింగ్ పరీక్షలు నిర్వహించారు వేసవిలో విద్యార్థిని విద్యార్థులుఖాళీగా ఉండ కుండా ప్రభుత్వ ఏర్పాటు చేసేది ఒక మంచి శు భ పరిణామ కార్యక్రమాన్ని గ్రంథాలయ అది కారిని డి=సాయమ్మ అన్నారు ఆమెతో పాటు సహాయ అధికారి రామకృష్ణ పలువురు విశ్రాంతి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

జెఆర్పురం పంచాయతీ సమస్యలు పరిష్కారించాలని వినతి

విశాలాంధ్ర - రణస్థలం : మండలం కేంద్రం వెంకటేశ్వర కాలనీ ఆరో వార్డు సమస్యలు పరిష్కరించాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో శాసనసభ్యులు నడుకుదుటి ఈశ్వరరావు ఎన్ ఈ ఆర్ కు గురువారం జేఆర్ పురం పంచాయతీ వెంకటేశ్వర కాలనీ 6వ వార్డులో ప్రజలకు ఉపయోగపడే కొన్ని సమస్యలు పరిష్కరించమని 1) సోలార్ లైట్స్ 2) వాటర్ ట్యాంకు 3) సిసి రోడ్ అండ్ కాలువలు మా యొక్క కాలనీ ప్రజలు సమస్యలను పరిష్కరించమని ఎమ్మెల్యే ని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ యువత జోగ ఆది, ధనంజయ, మణికంఠ, రాంబాబు తదితరులు ఉన్నారు.

రాజధాని అమరావతితోనే రాష్ట్ర భవిష్యత్తు

విశాలాంధ్ర - కవిటి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా పాల్గొనే అమరావతి రాజధాని పునర్ని ర్మాణ సభను విజయవంతం చేద్దామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ పిలుపునిచ్చారు. ప్రధాని సభను విజయవంతం చేయడానికి కవిటి మండల కేంద్రం నుండి బస్సును ఏర్పాటు చేసి ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కూటమి నేతలకు దిశా నిర్దేశం చేసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సభను విజయవంతం చేయడానికి అందరూ సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. రాజధాని అమరావతితోనే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు ఆధారపడి ఉందని స్పష్టం చేశారు. ఒక్క అవకాశం అంటూ అధికారం చేపట్టిన జగన్ మోహన్ రెడ్డి అమరావతి నిర్మాణాన్ని అర్ధంతరంగా ఆపేసి, ఐదేళువెనక్కి తీసుకెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు రాజధానులంటూ ప్రజలందరినీ జగన్ మోసం చేశారని దుయ్యబట్టారు. రాజధాని అమరావతి పునర్నిర్మాణంతోనే ఆంధ్రప్రదేశ్ యువతకు భవిత, భవిష్యత్తుకు భరోసా అని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతి పునర్నిర్మాణ బాధ్యత తీసుకున్నారని వెల్లడించారు. అమరావతి పునర్నిర్మాణం సందర్భంగా మే 2వ తేదీ జరిగే ప్రధాని నరేంద్ర మోదీ సభలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ సభను విజయవంతం చేసి ముఖ్యమంత్రి చంద్రబాబుకి, రాజధాని అమరావతికి మద్దతు తెలియజేయాలని పిలుపు ఇచ్చారు. అదే విధంగా భారీ ఎత్తున జరిగే పునర్నిర్మాణ కార్యక్రమంలో పాల్గొనడానికి లక్షలాదిగా తరలి వచ్చే కార్యక్రమానికి కూటమి కార్యకర్తలతో పాటు మనము భాగస్వాములు అవుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మురళీమోహన్,ఎంపీడీవో శ్రీనివాస రెడ్డి ,కూటమి నేతలు బెందాళం రమేష్, పి. కృష్ణారావు, మని చంద్ర ప్రకాష్, సంతోష్ కుమార్ పట్నాయక్, బాసుదేవ రౌలో,బార్ల చినబాబు, బాసు దేవ రౌలో,బెందాళం తిరుమల కుమార్, ఆరంగి మధు, ఏ రాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పదిలో మండల టాపర్‌కు వైసీపీ అభినందన

విశాలాంధ్ర - ఆమదాలవలస : అమదాలవలస మండలం ప్రభుత్వ పాఠ శాలలో పదవ తరగతి పరీక్ష టాపర్‌గా నిలిచిన కూటి కుప్పల సృజనను నియోజకవర్గ వైసిపి సమన్వ యకర్త డాక్టర్ చింతాడ రవికుమార్ గురువారం అభినందించారు. ఆమదాలవలస మండలం తొగరాం జిల్లా పరిషత్ ఉన్నత

పాఠశాలలో విద్య నభ్యసించి ఎస్ఎస్సి ఫలితాల్లో 586 మార్కుల తో మండలం స్థాయి లో ప్రథమ స్థానంలో నిలిచిన కొత్తవలస గ్రామానికి చెందిన కూటికుప్పల సృజనను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి ఇంతటి ఉత్తమ ప్రతిభ కనబరిచిన సృజన భవిష్యత్తు లో ఉన్నత శిఖరాలను అధిరోహించి మన శ్రీకాకుళం జిల్లా కు మంచి పేరు తీసుకురా వాలని డాక్టర్ చింతాడ రవికుమార్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిగురుపల్లి రవికుమార్ సృజన తండ్రి కొత్తవలస ఎంపీటీసీ ప్రతినిధి కూటికుప్పల సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల ఆరోగ్యానికి కృషి

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : తీర ప్రాంత రక్షణతో పాటు మత్స్యకారుల ఆరోగ్యానికి వైద్య శిబిరాలను కూడా నిర్వహిస్తున్నట్టు మెరైన్ డీఎస్పీ బి.నాగేశ్వరరావు అన్నారు. మండలం డి.మత్స్యలేశం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో మత్స్యకార సంఘ భాగస్వామ్యంతో వె సరైన్ పోలీసు, జెమ్స్ ఆసుపత్రి సంయుక్తంగా గురువారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపల వేట నిషేధం సమయంలో దాదా పుగా మత్స్యకారులంతా స్వగ్రామాల్లోనే ఉంటారన్న ఉద్దేశ్యంతో వైద్య శిబిరాలను ఏర్పాటుచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మూగి శ్రీరాములు, కళింగపట్నం మెరైన్ ఇన్స్పెక్టర్లు జి.హరికృష్ణ, కె. మహాలక్ష్మి, ఏఎస్ఐ వెంకటరావు, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ సురేష్, వ్యాయామోపాధ్యాయుడు సీహెచ్.శ్రీ నివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువతికి గాయాలు

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : గురువారం మధ్యాహ్నం పట్టణంలో వి.కె పేట, కొత్త వీధి జంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పెద్దాకుల వీధికి చెందిన కిల్లంశెట్టి శరణ్య (32) గాయ పడింది. క్షతగాత్రురాలు స్కూటీ పై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ వేగంగా వచ్చి ఢీకొనడంతో ప్రమాదం జరిగినట్లు స్థానికుల సమాచారం. విషయం తెలుసుకున్న పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ముకుందరావు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించి కేసు నమోదు చేసి ధర్యాప్తు ప్రారంభించారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు కవిటి మండలం అమ్మవారి పుట్టుగ గ్రామానికి చెందిన సవరాశి దుదుష్టి ట్రాక్టర్‌ను వేగంగా, నిర్లక్ష్యంగా నడిపి ఎదురుగా వస్తున్న స్కూటీని ఢీకొట్టడంతో బాధితురాలి ఎడమకాలికి బలమైన గాయంతో

పాటు శరీరం పై అక్కడక్కడ రక్తగాయలవ్వగా చికిత్స కోసం 108లో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి అక్కడి వైద్యుల సిఫార్సుతో మెరుగైన వైద్యం కోసం బరంపురం ఎం.కె.సి.జికి తరలించారు.

కూటమి ప్రభుత్వంతోనే పేద ప్రజల బ్రతుకుల్లో వెలుగులు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి/ కోటబొమ్మాళి : కూటమి ప్రభుత్వం తోనే పేద ప్రజల బ్రతుకుల్లో వెలుగులు నిండుతాయని శ్రీకాకుళం జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షుడు నౌగాపు నాగరాజు అన్నారు. ఈ మేరకు గురువారం తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్డులను నాగరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటా డుతూ అన్ని సామాజిక వర్గాలతో పాటు, నాయి బ్రాహ్మణులకు 20,000 నుంచి 25 వేల రూపాయల వరకు భరోసా సహాయం పెంచారని ఆయన అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొ క్క టిగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెరవేం స్తున్నారని అన్నారు. అందులో భాగంగా నాయి బ్రాహ్మణులకు ఇచ్చిన హామీ నెరవేర్చాలని అన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా సంతబొమ్మాళి శాఖ గ్రంథా లయంలో గురువారం 20 మంది విద్యార్థులకు సంతబొమ్మాళి గ్రామానికి చెందిన పప్పు భీమారావు ఉచితంగా నోట్స్ లు పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ శాఖ అధికారి కే.కృష్ణారావు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రోత్సహించే దాతలు ముందుకు రావాలని, నోట్స్ లు పెన్సిళ్ల పంపిణీతో విద్యార్థుల్లో కొత్త ఉత్సాహం నెలకొందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సహా యకులు బాబురావు పాఠకులు విద్యార్థులు ఉన్నారు.

చిన్నారికి ఆర్థిక సహాయం



విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : మండలం చీపురుపల్లి పంచాయితీ గడూరు గ్రామానికి చెందిన జోగి సాంబమూర్తి, కుమారుడు యువాన్ విశాఖపట్నం ఒక ప్రైవేటు ఆసుపత్రిలో కంటికి సంబంధించిన వ్యాధికు చికిత్స పొందుతున్నారు. యువాన్ చికిత్స కోసం మెట్టూరు పంచాయతీ ఒంకులూరు గ్రామానికి చెందిన శ్రీఆదిబలిజ సేవా సంఘం మరియు గ్రామస్తులు పెద్ద మనస్సుతో స్పందించి యువాన్ చికిత్స కోసం 92,450 రూపాయలు గడూరు సంఘం పెద్దల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఒంకులూరు సంఘం పెద్దలకు గడూరు పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు.

సేవలే గుర్తింపు తీసుకొస్తాయి

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : ఉద్యోగ విధి నిర్వహణలో ప్రజలకు చేసిన సేవలే గుర్తింపును తీసుకొస్తాయని కాశీబుగ్గ డీఎస్.పి వి.వెంకట అప్పారావు అన్నారు.గురువారం వజ్రపుకొత్తూరు పోలీసు స్టేషన్ లో పని చేస్తూ ఉద్యోగ విరమణ పొందిన ఏ.ఎస్.ఐ నూక అప్పలనాయుడు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ ల విధి నిర్వహణ కత్తిమీద సాము లాంటిదని అన్నారు.ప్రజలతో స్నేహ పూర్వక పోలీసింగ్ చేస్తూ నిష్పక్షపాతంగా విధులు నిర్వ హించడం మన భాధ్యత అన్నారు.ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ పొందిన అప్పలనాయుడును సిబ్బంది ఘనంగా సత్కరించారు.సన్మాన గ్రహీత అప్పలనాయుడు మాట్లాడుతూ 36 ఏళ్ళ పోలీస్ జీవితాన్ని తోటి సిబ్బంది అధికారులు కుటుంబ సభ్యులు సహకారంతో పూర్తి చేశానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాశీబుగ్గ గ్రామీణ సీఐ తిరుపతి, ఎస్ఐ బుడుమూరు నిహల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పీఆర్సీ కమిటీ ఏర్పాటు, ఐ.ఆర్ మంజూరుపై నిర్ణయం తీసుకోవాలి

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : 12వ పిఆర్సీ అమలు ఇప్పటికే 22 నెలలు ఆలస్యమైనందున వెంటనే పీఆర్సీ కమిటీని నియమించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా వెంటనే మధ్యంతర భృతి(ఐ.ఆర్) 30 శాతం ప్రకటించాలని స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (ఎస్టీఏ) రాష్ట్ర ప్రధానకార్యదర్శి తమ్మినేని చందనరావు డిమాండ్ చేశారు. గురువారం వజ్రపుకొత్తూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు చెల్లించవలసిన ఆర్థిక బకాయిలు చెల్లించాలన్నారు, ఇంకనూ చెల్లించవలసిన 11వ పిఆర్సీ ఎరియర్స్, డి.ఎ, సరెండర్ లీవ్, సిపిఎస్ ఉద్యోగుల బకాయిలతో కలిపి వేల కోట్లు ప్రభుత్వం చెల్లించవలసి ఉందని వెంటనే చెల్లింపులకు సంబంధించి రోడ్ మ్యాప్ ప్రకటించి, బకాయిల చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే 2024 జనవరి నుండి ఇప్పటివరకు మూడు విడతల డిఏలు పెండింగ్ లో ఉన్నాయని వెంటనే ఒక్క డిఏ అయినా మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే కేంద్ర ప్రభుత్వము దొడ్డిదారిన ప్రవేశపెట్టిన పెన్షన్ సవరణ బిల్లు వలన పెన్షనర్లు రెండుగా విభజింపబడుతున్నారన్నారు. పెన్షన్ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. సిపిఎస్/జిపిఎస్ స్థానంలో మెరుగ్గైన పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని మేనిఫెస్టోలో ఇచ్చిన హామీపై ప్రభుత్వం ఇంతవరకు ఎటువంటి చర్య తీసుకోలేదన్నారు.కనీసం 2004 సెప్టెంబరు 1వతేదీ ముందు నియామక ప్రక్రియ ప్రారంభం అయిన వారిని పాత పెన్షన్ విధానం లోకి తీసుకోవచ్చుని కేంద్రప్రభుత్వం ఇచ్చిన మెమో.57 ను సైతం అమలు చేయని పరిస్థితి నెలకొన్నదని అన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయవలసిన ప్రభుత్వం నిర్లిప్త ధోరణితో వ్యవహరిస్తోందన్నారు.ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రభుత్వాలు ప్రయోగశాలగా మార్చివేస్తున్నాయన్నారు. ప్రభుత్వం మారినప్పుడు కొత్త నిర్ణయాలు తీసుకోవడం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పడిపోతుందన్నారు. విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలు, ఎమ్మెల్సీల సూచనలు సలహాలు తీసుకుని ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసే నిర్ణయాలు తీసుకోవాలన్నారు. గత పిఆర్సీ లో పెన్షనర్లకు తగ్గించిన అదనపు క్వాంటం పెన్షన్ పునరుద్ధరించాలని కోరారు.

కార్మిక సంక్షేమాన్ని పట్టించుకోని ప్రభుత్వాలు

విశాలాంధ్ర - పలాస : కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని వైసిపి పట్టణ అధ్యక్షులు శిష్టు గోపి అన్నారు. గురువారం ప్రపంచ కార్మికదినోత్సవం సందర్భంగా పలాస-కాశీబుగ్గ క్యాషూ లేబర్ అసోసియషన్ ఆధ్వర్యంలో లేబర్ కోలనిలో మేడే దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాషూ లేబర్ అసోసియేషన్ అధ్యక్షుడు మరియు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శిష్టు.గోపీ,కౌన్సిలర్ అంబటి.మాధురి ఆనంద్,లీగల్ అడ్వైజర్ కోమర దేవరాజు మరియు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పలాస నియోజకవర్గం ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు అంబటి ఆనంద్ చేతుల మీదిగా కార్మిక ఐక్యత జెండాను ఆవిష్కరించి కార్మిక సోదరులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా శిష్టు.గోపీ మాట్లాడుతు ప్రస్తుత కూటమి ప్రభుత్వం కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని చెప్పారు.గత ప్రభుత్వంలో అమలైన సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం పూర్తిగా రద్దు చేసి, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును కూడా పునఃరుద్ధరించకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అసంఘీటిత కార్మికుల ఆహుక్కులను కాలరాస్తున్న ఈ ప్రభుత్వం తక్షణమే కార్మిక సంక్షేమ బోర్డును పునఃరుద్ధరించాలని డిమాండ్ చేశారు.కార్మిక సోదరులు ఐక్యమత్యంతో పోరాటం చేసి న్యాయంగా కార్మికులకు చెందవలసిన హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే ఇటీవల విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన కార్మికుల పిల్లలు .బుడత.హారిక 552/600, .పల్లేటి.చరణ్ 546/600, .బగాది.మహి 532/600 మరియు ఇంటర్ లో 1.యాదం.రోజా 984/1000, .బిసాయి.అమృత 428/440 మార్కులు సాదించినందుకుగాను క్యాషూ లేబర్ అసోసియేషన్ నాయకులు వారికి దుశ్శాలువాలతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో లండ.రమణ, బగాది.సింహాచలం, బమ్మిడి.సుధ, మార్పు. కృష్ణ, రాపాక.మహేష్, కొవిరి. జగన్ పాల్గొన్నారు.

ఐతమ్ అంతర్జాతీయ సదస్సు గోడపత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర - టెక్కలి : ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎమ ర్జింగ్ మెటీరియల్స్ ఫర్ టెక్నాల జికల్ అప్లికేషన్స్' అనే అంశంపై

2025 డిసెంబరు 10,12 తేదీల్లో జరగబోవు అంతర్జాతీయ సదస్సు వెబ్సైట్ను, గోడ పత్రికను కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు గురువారం ఆవిష్కరించారు. ఈ సదస్సులో పైన పేర్కొన్న అంశంలో పరిశోధనలు చేస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఈ గోడపత్రిక ఆవిష్కరణలో సదస్సు చైర్ వ్యవహరిస్తున్న ఐతమ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు, కో-చైర్ ఎ.సంతోషకుమార్,కన్వీనర్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డీన్ డాక్టర్ బి. వి. రమణ, ఆరెస్టీ డీన్ డాక్టర్ డి.శ్రీరాములు, కో-కన్వీనర్లు డాక్టర్ ఎం.వి.రత్నమణి, డాక్టర్ ఎం.రమణయ్య,డాక్టర్ ఎం.జయంతిరావు, డాక్టర్ టి.నరేష్ అసోసియేట్ డీన్ డాక్టర్ కె.వేణుగోపాల్, డీన్డాక్టర్ డి.విష్ణుమూర్తి, హెచ్ ఒడిలు డాక్టర్ డి.విజయ్కుమార్, డాక్టర్ వి. అశోక్ కుమార్,డాక్టర్ వై.రమేష్, డాక్టర్ ఎం.వి.వి.చంద్రశేఖర్, డాక్టర్ పి.శ్రీహరి, డాక్టర్ పి.దినకర్, డాక్టర్పి.శివకుమార్, ప్రొఫెసర్ జి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా మే డే ఉత్సవాలు

విశాలాంధ్ర - పలాస : ప్రపంచ కార్మిక వర్గ దినం మేడే సందర్భంగా గురువారం మండలం మాకన్నపల్లి గ్రామంలో ఉపాధి హామీ శ్రామికులు ప్రజా కళామండలి ఆధ్వర్యంలో 139వ మేడేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 8 గంటల పని దినం కోసం హక్కుల కోసం తన ప్రాణాలర్పించిన శ్రామిక ఉద్యమ నాయకులకు జోహార్లు అర్పించారు. ప్రపంచ పెట్టుబడిదారి వర్గం 8 గంటల పని దినాన్ని హరించి వేయడానికి ప్రయత్నిస్తున్న ఈ సమయంలో మరింత నిబద్ధత దీక్షతో పోరాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ప్రజా కళామండలి జిల్లా అధ్యక్షులు చిరంజీవి, పి.వో.డబ్ల్యు. జిల్లా అధ్యక్షురాలు కుసుమ అన్నారు. కార్మిక హక్కులను కాలరాస్తున్న 4 కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజా కళామండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.నీలకంఠం, శ్రీకాంత్, సాలిన కూమార్, ఆకాష్, పివోడబ్ల్యు మహిళా సంఘం నాయకురాలు హేమ, రైతు నాయకులు రాపాక చిన్నారావు, అజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కాశీబుగ్గ : అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా గురువారం కాశీబుగ్గ జనజాగృతి కార్యాలయంలో అధ్యక్షులు డాక్టర్ కుమార్ నాయిక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ తెప్పల కృష్ణమూర్తి మాట్లాడుతూ కార్మికుల శ్రమ ఫలితమే మన సౌభాగ్యానికి మూలమని అన్నారు. జనజాగృతి సభ్యులు బాలక చిట్టిబాబు, కోశాధికారి వి.కాళిదాసు, శ్రామిక గీతాలను అలపించారు. కార్యక్రమంలో మద్దు నాగేశ్వరరావు, మద్దు రాజేశ్వరి, గణపతి, బాబూరావు, డి.శ్రీధర్‌లు పాల్గొన్నారు.

కార్మికులు ఉచిత న్యాయ సహాయం పొందండి
జూనియర్ సివిల్ జడ్జి మాధురి

విశాలాంధ్ర - పలాస : అసంఘటిత కార్మికులకు ఉచిత న్యాయ సహాయం అమల్లో ఉందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని పలాస జూనియర్ సివిల్ జడ్జి యూ. మాధురి అన్నారు. గురువారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా పలాస జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో మండల న్యాయాధికార

సంస్థ చైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జి యూ మాధురి అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా జడ్జి మాధురి మాట్లాడుతూ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ద్వారా అందుబాటులో ఉన్న అసంఘటిత కార్మికుల పథకం అలాగే ఇండస్ట్రియల్ వర్కర్స్ మరియు పారిశ్రామిక కార్మికులకు కూడా ఉచిత న్యాయ సహాయం ఉన్నదని ఆమె తెలిపారు. మహిళలైన వారికి ప్రసూతి బీమా సౌకర్యాలు ఉన్నాయని వారి వివరాలను కార్మిక శాఖ కార్యాలయంలో నమోదు చేయించుకున్న వారు అన్ని రకాల బీమాలకు అర్హులని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఫయాజ్ అహ్మద్ (గని), ఉపాధ్యక్షులు బి కే ఆర్ పట్నాయక్, సంయుక్త కార్యదర్శి జీఎంఎస్ అనిల్ రాజ్, సీనియర్ న్యాయవాదులు పైల రాజరత్నం,వై హేమకుమార్,చంద్రశేఖర్ తాండ్ర మురళీమోహన్, జి ప్రభాకర్, హనుమంతు సుధారాణి, చాపర దివ్య, చిట్టిబాబు, శ్రీనివాసరావు శ్యామసుందర్, కోర్టు కానిస్టేబుల్స్, సూపరింటెండెంట్ కృష్ణ కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉద్యానవన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వ విప్ అశోక్‌కు వినతి

విశాలాంధ్ర - కవిటి : ఉద్దాన ప్రాంతంలో ప్రధాన పంట కొబ్బరికి తెల్ల దోమ వలన అపార నష్టం జరుగుతున్న నేపథ్యంలో నష్ట నివారణ చర్యలు చేపట్టాలని అలాగే పాడైపోయిన జీడిమామిడి పంటలకు,కొబ్బరి పంటకు ప్రభుత్వం తరుపున ఇన్సూరెన్స్ పథకం వర్తించేలా చేయాలని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ కు ఉద్యానవన రైతులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రధానమైన కొబ్బరి పంటకు గత కొన్నేళ్ళుగా పట్టి పీడుస్తున్న చీడపీడలు, తుఫానులు, వర్షాభావం వలన ఈ ప్రాంతంలో కొబ్బరి పంటకు అపారమైన నష్టం వాటిల్లి రైతులు ఆర్థికంగా చితికిపోయారని అన్నారు. ఈ కష్ట కాలంలో తెల్లదోమగా పిలవబడే ఈ వ్యాధి మొత్తం

విస్తరించి కొబ్బరితో పాటు అన్ని రకాలైన ఉద్యానవన పంటలను సర్వనాశనం చేస్తున్నది అన్నారు. ఈ పరిస్థితులలో ఈ వ్యాధి నివారణకు ప్రభుత్వపరంగా సరైన చర్యలు తీసుకోని పక్షంలో భవిష్యత్తులో ఉద్యానవన పంటలు సర్వనాశనమై ఇక్కడి రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు వస్తాయనీ వివరించారు . కొబ్బరి పంటను పీడిస్తున్న తెల్లదోమ, ఎర్రముట్టి, నల్లముట్టి, పీకపురుగు, కొమ్ముపురుగు, గ్యానోడెర్మా నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలనీ,ఈ సీజన్లో పాడైపోయిన జీడి, మామిడి పంటలకు పరిహారం ఇప్పించి జిల్లా మొత్తం కాకుండా ప్రస్తుతమున్న తెల్లదోమ వలన జీడి, మామిడి మొత్తం పంట పాడైపోయిన ఈ ప్రాంతంలో సమగ్ర పరిశీలన జరిపి పంట భీమా చేసిన రైతులకు భీమా సౌకర్యం వర్తింపజేయాలనీ కోరారు. అరకొరగా చేసిన కొబ్బరి,జీడిమామిడి పంట భీమా పథకం రైతులందరికీ వర్తింప జేయాలనీ అన్నారు. సంభందిత అధికారులతో తక్షణమే సమావేశం ఏర్పాటు చేసి రైతులకు జరుగుతున్న నష్టం అంచనాలు వేయించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళే ఏర్పాటు చేసి తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉద్యానవన రైతులు పాల్గొన్నారు.

అమరావతికి పయనం

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పునర్నిర్మాణ ప్రారంభోత్సవానికి ప్రజలకు ప్రభుత్వం ఆహ్వానించడంతో గురువారం ఇచ్ఛాపురం నుండి 34 మంది రెండు బస్సుల్లో ప్రయాణ మైయ్యారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో చేపట్టిన కార్యక్రమానికి సిద్ధం చేసిన బస్సులను తహశీల్దార్ వెంకట్రావు, ఎమ్పీడీఓ కె. రామారావు, మున్సిపల్ కమీషనర్ ఎన్. రమేష్‌లు జెండా ఊపి ప్రారంభించారు. 11,22 కౌన్సిలర్లు ఆశి లీలారాణి, కె.దిలీప్, టి.డి.పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డిఎస్ సి గ్రాండ్ మోడల్ టెస్ట్ కు విశేష స్పందన

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : గరుడభద్ర షైనింగ్ స్టార్ యువజన సంఘం 25వ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. యువజన సంఘం పతాకాన్ని సంఘ అధ్యక్షుడు ఎలుకల సంతోష్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి డిఎస్ సి గ్రాండ్ మోడల్ టెస్ట్ నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి 500 మంది వరకు అభ్యర్థులు హాజరై పరీక్ష రాసారు. మొదటి బహుమతి గా కె. స్వప్న (శ్రీకాకుళం), ద్వితీయ బహుమతి కె. భారతి (శ్రీకాకుళం), తృతీయ బహుమతి ఎన్. శ్యామల (విజయనగరం) కైవసం చేసుకున్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి రూ. 10 వేలు, రూ. 9 వేలు, రూ. 8 వేలు అందించారు. అదేవిధంగా 4,5,6,7, 8, 9,10 స్థానాల్లో మజ్జి రామలక్ష్మి, అశ్విని, పి. రామలక్ష్మి, డి. మహేష్, వి. చంద్రకళ, దాసరి ధనలక్ష్మి, అలంకార ఝాన్సీ నిలిచారు. విజేతలకు మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు చేతుల మీదుగా బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గూడ గిరిజ, సర్పంచ్ ప్రతినిధి గూడ ఈశ్వరరావు, గాయత్రి విద్యాలయం ప్రిన్సిపాల్ షణ్ముఖరావు, వై. ధర్మారావు, వై. అప్పారావు, ఎస్. జగ్గారావు, గూడ భాస్కరరావు, వై. ఆనందరావు, ఆర్. భాస్కరరావు, అర్లి దానేసు, జగన్, గ్రామ సంఘం కార్యదర్శి చెల్లూరు పాపారావు, యూత్ కార్యదర్శి జి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీ రామ చెండమ్మా తల్లి వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం రుంకు గ్రామంలో గ్రామ ఇలవేల్పు శ్రీ రామ చెండమ్మా వార్షికోత్సవ వేడుకలు గురువారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం లో మహిళలు ప్రత్యేక పూజలు చేసి, పెద్ద ఎత్తున ముగ్రాటలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు.. మొక్కులు చెల్లించి, దర్శనం చేసుకున్నారు.. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామ పెద్దలు, యువత, బంధువులు పెద్ద ఎత్తున పాల్గొని, మొక్కులు చెల్లించుకున్నారు.

ఐతమ్ అంతర్జాతీయ సదస్సు గోడపత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర - టెక్కలి : ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎమర్జింగ్ మెటీరియల్స్ ఫర్ టెక్నాలజికల్ అప్లికేషన్స్' అనే అంశంపై 2025 డిసెంబరు 10,12 తేదీల్లో జరగబోవు అంతర్జాతీయ సదస్సు వెబ్సైట్ను, గోడ పత్రికను కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు గురువారం ఆవిష్కరించారు. ఈ సదస్సులో పైన పేర్కొన్న అంశంలో పరిశోధనలు చేస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఈ గోడపత్రిక ఆవిష్కరణలో సదస్సు చైర్ వ్యవహరిస్తున్న ఐతమ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు, కో-చైర్ ఎ.సంతోషకుమార్,కన్వీనర్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డీన్ డాక్టర్ బి. వి. రమణ, ఆరెస్టీ డీన్ డాక్టర్ డి.శ్రీరాములు, కో-కన్వీనర్లు డాక్టర్ ఎం.వి.రత్నమణి, డాక్టర్ ఎం.రమణయ్య,డాక్టర్ ఎం.జయంతిరావు, డాక్టర్ టి.నరేష్ అసోసియేట్ డీన్ డాక్టర్ కె.వేణుగోపాల్, డీన్డాక్టర్ డి.విష్ణుమూర్తి, హెచ్ ఒడిలు డాక్టర్ డి.విజయ్కుమార్, డాక్టర్ వి. అశోక్ కుమార్,డాక్టర్ వై.రమేష్, డాక్టర్ ఎం.వి.వి.చంద్రశేఖర్, డాక్టర్ పి.శ్రీహరి, డాక్టర్ పి.దినకర్, డాక్టర్బి.శివకుమార్, ప్రొఫెసర్ జి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పభుత్వ బడులను బలోపేతం చేద్దాం

విశాలాంధ్ర -నందిగాం : ప్రభుత్వ బడులను కాపాడుకొని విద్యకి పెద్దపీట వేసి బలోపేతం చేద్దామని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి బాలక శంకరరావు అన్నారు. పురస్కరించుకొని నందిగాంలో ఆ శాఖ మండల అధ్యక్షుడు కె. కుమారస్వామి ఆధ్వర్యంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమాన పనికి సమాన వేతనం అన్నది యూటీఎఫ్ నినాదమన్నారు. అంతకు ముందు కార్మిక జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు ఎగులపతిరావు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో అప్పలనాయుడు

విశాలాంధ్ర - జలుమూరు : మండలం లింగాలవలస గ్రామంలో జరుగుతున్న గ్రామీణ ఉపాధి హామీ పనులను గురువారం మండల అభివృద్ధి అధికారి కొమరావు అప్పలనాయుడు పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఉపాధి లేని నిరుపేదలకు ఇది మంచి పథకమని దీన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం అక్కడ కూలీలతో పథకం వలన లాభ నష్టాలు గురించి వారి అడిగి తెలుసుకున్నారు. అదే గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా అందే వివిధ రకాల పింఛన్లను లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. ఆయనతోపాటు ఫీల్డ్ అసిస్టెంట్ దుంగ రాంబాబు పలువురు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర-రణస్థలం/ జి.సిగాడాం : ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. గురువారం వాంద్రంగి గ్రామంలో పింఛన్ పంపిణీ తీరుపై అకస్మికంగా ఆయన పరిశీలించారు. పింఛనుదారుల ఇంటింటికి వెళ్లి నగదు అందుతున్న తీరును పర్యవేక్షించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో రహదారులపై కట్టడాలు, కాలువల్లో అడ్డంకులపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. వాటిని తొలగించాలంటూ సంబంధిత లబ్ధిదారులకు నోటీసులు ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శి గౌరీశంకరరావుకు ఆదేశించారు. రహదారులపై ఇంటి సామగ్రి పెట్టి వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించొద్దని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన ఇంకుడు గుంతల పనులను పరిశీలించిన కలెక్టర్, ప్రతి ఇంటి ముందు గుంతల నిర్మాణం తప్పనిసరిగా ఉండేలా చూడాలని ఎపిఓ సత్యనారాయణకు సూచించారు. గ్రామ పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రతి ఉద్యోగి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా సమర్థ వంతంగా సేవలందించాలన్నారు. ఈ పర్యటనలో స్థానిక సర్పంచ్ సాకేటి నాగరాజు, ఎంపీటీసీ సభ్యులు బూరాడ శ్రీదేవి, బూరాడ వెంకటరమణ, తహసీల్దార్ ఎం. శ్రీకాంత్, ఎంపీడీఓ రామకృష్ణ, ఏఈఈలు కుసుమ, సత్యనారాయణ, ఏపీఎం రెడ్డి రామకృష్ణం నాయుడు కలెక్టర్ పర్యటనలో పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను కాపాడుకుందాం

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లండ వెంకటరావు

విశాలాంధ్ర - పాతపట్నం : ఎన్నో పోరాటాలతో సాధించుకున్న హక్కులను హరించే లా పాలక ప్రభుత్వాల తీరు ఉందని, కార్మిక హక్కుల రక్షణకు పోరాటాలు అవసరం అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లండ వెంకటరావు అన్నారు. మే డే పురస్కరించుకొని అరుణపతాకాన్ని గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడే అంటే ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారని,కార్మికుల హక్కుల సాధన, పోరాటాలు లో అమరులకు స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో ఏపీ మహిళా సమాఖ్య నాయకురాలు దూసి శారద, సిపిఐ నాయకులు దూసి భాస్కరరావు పాల్గొన్నారు.

కిడ్నీ పేషెంట్‌కు రూ.10 వేలు పింఛన్ అందించిన టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర - నరసన్నపేట : గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, చంద్రబాబు నాయుడు వృద్ధులకు, రోగులకు పింఛన్ అందచేశారని, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు, బలగ ప్రహర్షకుమార్ అన్నారు. గురువారం స్థానిక హడ్కో కాలనీలో కిడ్నీ సమస్యతో ఉన్న డయాలసిస్ పేషెంట్‌కు రూ.10వేలు నగదు అందచేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్, బతకల సంతోషి, టిడిపి నాయకులు, సదాశివుని రాంబాబు, బతకల గోపి, గుడ్ల శ్రీరాములు, కింజరాపు చిన్నవాడు, గుడ్ల వెంకటరమణ పాల్గొన్నారు.

ఐతమ్ నూతన పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర - టెక్కలి : ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల ఎంబిఏ విభాగంలో ప్రొఫెసర్లుగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కొప్పల వేణుగోపాల్, డాక్టర్ డి.విష్ణుమూర్తిలు నూతన నంగా వ్రాసిన మార్కెటింగ్ స్మాల్ బిజినెస్ అనే పుస్తకాన్ని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన పుస్తకం కోసం వివరిస్తూ చిన్నతరహా పరిశ్రమలు, ఉత్పత్తి,మార్కెటింగ్ వంటి అంశాల గూర్చి క్షుణ్ణంగా అధ్యయనం చేసి రచయితలు పుస్తకంలో పొందుపరిచడం వల్ల ఈ రంగంలో ఉన్న వారికి ఎంతో ఉపకరిస్తుందన్నారు. ఈ పుస్తకావిష్కరణలో డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీని వాసరావు, డీన్లు డాక్టర్ డి.శ్రీరాములు, డాక్టర్ బి.వి.రమణ, డాక్టర్ బి.శివకుమార్‌లు పాల్గొని అభినందించారు.

ఉజ్జయిని మహంకాళి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం

విశాలాంధ్ర - జలుమూరు : మండల కేంద్రం సారవకోట గ్రామంలో కొలువై ఉన్న శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో గురువారం 25వ సంవత్సర విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. తెల్లవారుజామున అమ్మవారికి ప్రత్యేక పూజలు అనంతరం అలంకరణ ఆలయ ప్రాంగణంలో కుంకుమార్చనలు హోమం కార్యక్రమం జరిగింది. మధ్యాహ్నం వేలాదిమందికి అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ కార్యక్రమం జరుగుతుందని అక్కడ సభ్యులు తెలిపారు. అమ్మవారిని నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ సంఘ అధ్యక్షులు ముచ్చేటి కామేశ్వరరావు దర్శించి పూజలు చేపట్టారు. అనే గ్రామాల నుండి భక్తులు పాల్గొని అమలు దర్శించి ఆశీస్సులు అందుకున్నారు.

3, 4 తేదీల్లో బారువ బీచ్ ఫెస్టివల్ .. ఏర్పాట్లపై కలెక్టర్ ఆదేశాలు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : సుదూర తూర్పు తీరంలో అద్భుత ప్రకృతి అందాలతో అలరారే బారువ బీచ్... మే 3, 4 తేదీల్లో మరోసారి సందడిగా మారబోతోంది. ఈసారి బీచ్ ఫెస్టివల్‌ను మరింత ప్రతిష్టాత్మకంగా, ప్రజల దృష్టిని ఆకర్షించేలా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలసి అన్ని శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్లపై పలు కీలక సూచనలు చేశారు. ఈ ఫెస్టివల్‌కు రాష్ట్రం నలుమూలల నుంచి 70-%80 మంది క్రీడాకారులు హాజరుకానున్నారు. పలాస ఆర్డీవో ఓవరాల్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తారని తెలిపారు. హరిత రిసార్ట్స్ ను సిద్ధంగా ఉంచాలని, పబ్లిక్ పార్కింగ్, బారికేడింగ్ వంటి అంశాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ బాధ్యతను శ్రీకాకుళం ఆర్డీవోకు అప్పగించారు. బీచ్ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత, ఫుడ్ స్టాళ్ల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకూడదని స్పష్టం చేశారు. బోటు షికార్‌కు భద్రతతో పాటు ప్రయాణికులకు తక్కువ రుసుముతో ఉత్తమ అనుభవం కలిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. జల క్రీడలను ఉత్తమంగా నిర్వహించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు తీసుకోవాలని సూచించారు. గత వారం జరిగిన ఫెస్టివల్ అనుభవాలను పాఠంగా తీసుకుని, ఈసారి మరింత పకడ్బందీగా ఏర్పాట్లు ఉండాలన్నారు. వివిధ శాఖల సమన్వయంతోనే ఈ వేడుక విజయవంతమవుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. వ్యవసాయం, మత్స్య, సివిల్ సప్లైస్, జిల్లా పంచాయతీ, క్రీడా ప్రాధికార సంస్థలు తమ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. పర్యాటకులకు ఇది గుర్తుండే అనుభవంగా మలచాలని అధికారులను ఆదేశించారు.

శ్రమజీవుల ఆశాజ్యోతి మే డే వర్ధిల్లాలి

టాక్సీ యూనియన్ గౌరవ అధ్యక్షులు శ్రీనివాసరావు

విశాలాంధ్ర - నరసన్నపేట : శ్రమ జీవుల ఆశాజ్యోతి మే డే వర్ధిల్లాలని పట్టణ టాక్సీ యూనియన్ గౌరవ అధ్యక్షులు, కొన్న శ్రీనివాసరావు అన్నారు. గురువారం మే కార్మిక దినోత్సవ వేడుకల్లో భాగంగా టాక్సీ యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చారిత్రాత్మిక అంతర్జాతీయ కార్మిక పోరాట దినోత్సవం మే డేను యావత్ ప్రపంచం జరుపుకుంటుందని తెలిపారు. అమరుల త్యాగాలతో మే డే వేడుకలు నిర్వహిస్తున్నామని, 8గంటల పని హక్కును సాధించుకోవటంతో పాటు ప్రపంచ కార్మికులారా ఏకం కండి అనే నినాదం ఆచరణలో ప్రపంచ కార్మిక వర్గం ఏకత్రాటిపైకి వచ్చిందన్నారు. కేంద్ర, రాష్ట్ర కార్మిక వర్గం నేటికి సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో కార్మికులందరూ ఏకత్రాటిపైకి వచ్చి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, బొత్స సంతోష్, అరవింద్, ఎన్‌టివి మధుసూధనరావు, నెయ్యిల సాంబశివరాజు, వేణు, మన్మధరావు, వసంత్‌కుమార్, లోవకుమార్, ఇంద్ర, రామారావు, శివ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల ప్రాణ త్యాగమే మే డే

విశాలాంధ్ర - కంచిలి : కంచిలి ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణ లో మేడే కార్యక్రమం నీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఇచ్ఛాపురం నియోజక వర్గం సీపీఐ నాయుకుడు సాలిన నారాయణ స్వామి ఆద్వర్యం లో జరిగింది. అలానే ఈ కార్యక్రమం లో రాష్ట్ర మహిళా సమైక్య కార్యవర్గ సభ్యులు జిల్లా కార్యదర్శి అరేలమ్మ పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ 19 వ దశాబ్ద కాలం నాటి నుండి రోజుకి 16 నుండి 18 గంటల పని చేయించుకుంటూ కార్మికులను వాడుకుంటున్నారని అలానే కరోనా కాలం నుండి కొన్ని సాఫ్ట్ వేర్ ఉద్యోగాల కంపెనీలు పని వేళలు అదనంగా పెడుతూ ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా ఉద్యోగాలను తీసి వేస్తున్నారని అన్నారు. అలానే కార్మికుల ప్రాణ త్యాగం ఈ మేడే అని చెప్పారు. ఈ కార్యక్రమానికి నారాయణస్వామి తో పాటుగా గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - కవిటి : పలాస ఎస్ ఎస్ 132 కెవి నందు మెంటినెన్స్ పనులు జరుగుతున్న నిమిత్తం కవిటి మండలంలోని కవిటి, బొరివంక, రాజపురం సబ్స్టేషన్ల పరిధిలో శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయింత్రం 5 గంటల వరకు కవిటి మండలంలోని అన్ని గ్రామాలకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగును పై విషయాన్ని గృహ వినియోగదారులు, వ్యవసాయ రైతులు సహకరించాలని కోరారు.

సందడిగా వేసవి విజ్ఞాన శిబిరం

విశాలాంధ్ర - నందిగాం : స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథ పాలకులు సత్తారు ఉదయ కిరణ్, ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాలు సందడిగా జరుగుచున్నాయి. గురువారం విద్యార్థులచే రుమాలు ఆటను ఆడించినట్లు ఆయన పేర్కొన్నారు.

మహా రుద్రాభిషేకంలో పాల్గొన్న వైసీపీ నేతలు

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని చిన్న కర్రివాని పాలెం గ్రామంలో శ్రీ కాశీ విశ్వనాధస్వామి సింహ ద్వారం ప్రతిష్ఠ, తారకనామా మహా రుద్రాభిషేకం గ్రామస్తుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, జడ్పీ చైర్పర్సన్ పిరియ విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, వైస్ ఎంపీపీ పూడి నేతాజీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.